# ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో 1900 ఉద్యోగాల భర్తీ

**నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి**

**సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం**

**సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు**

**సీఎండీ ఎన్.బలరామ్**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి12) సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని.. మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమని.. కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వ హిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి థర్మల్ సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు.

అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల -2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూల స్పందన లభించిందన్నారు. అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు. సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు.


రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందనీ, ఈ సంస్థను అభివృద్ధి చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు ఉన్న మాదిరిగానే బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్ లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 100 రోజుల్లో సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెడతామన్నారు.

సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల ధర్బాబు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మీ, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎంపీ, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కిసాన్ షాపింగ్ మాల్ కూల్చివేతన ? సిజ్ కె పరిమితమా?

**- లక్షలు చేతులు మారిన వైనం..? మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చేతివాటం.. కోర్టు ఆదేశాలు భేకతర్..?**

**- బలి అయ్యేది ఎవరు బయట పడేది ఎవరు? ఉద్యోగం ఉంటుందా ఉడుతుందా..?**




కామారెడ్డి బ్యూరో మార్చి 12 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారుల పనితీరు ఇష్టారాజ్యంగా మారింది. మున్సిపల్ కమిషనర్., టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ డి ఈ వాసుదేవ రెడ్డి, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఒకరేమిటి చెప్పుకుంటూ పోతే రాష్ట్ర రామాయణం, చెబితే మహాభారతం అన్నట్లుగా కామారెడ్డి మున్సిపల్ నెలకొంది. విచిత్రం ఏంటంటే ఇంటికి పర్మిషన్ తీసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించడం, పైగా రెండింటికి పర్మిషన్ తీసుకొని మూడు కమర్షియల్ నిర్మాణం చేపట్టడం టౌన్ ప్లానింగ్ అధికారి చేతివాటం చూపడం. టౌన్ బిల్డర్ రా పనితనంతో కామారెడ్డి పేరు ప్రఖ్యాతలు పడిపోతున్నాయి. గతంలో కామారెడ్డి మున్సిపాలిటీకి ఘనంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. మున్సిపాలిటీని ఇష్టారాజ్యంగా అధికారులు నాయకులు నగదు సమర్పించి పోస్టింగులు తీసుకుంటున్నారు. హైదరాబాద్ నుండి కామారెడ్డికి ఉద్యోగం నిమిత్తం రావడం విచిత్రంగా మారింది. కిషన్ షాపింగ్ మాల్ పై వాయిస్ టుడే ప్రతినిధి వివరణ కోరగా కిసాన్ షాపింగ్ మాల్ యాజమాన్యం కు ఇచ్చిన సమయం మించిపోయిందని బుధవారం నాలుగు గంటలకు కూల్చివేత,సిజ్,లలో ఏదో ఒకటి జరుగుతుందని సమాధానం చెబుతూనే నేను కలెక్టర్ దగ్గరకు వెళ్లాలని పాత్రికేయులు ప్రశ్నిస్తుండగానే వెళ్లిపోయారు.



## మోడీతోనే దేశంలో ప్రశాంతత : ఈటెల రాజేందర్

మల్కాజిగిరి: ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశంలో ప్రశాంతత సాధ్యమైందని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం రాత్రి మల్కాజిగిరి ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్లో జాతీయ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన స్వరరాగ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మానవ జీవితం కుటుంబంగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఇద్దరు ముగ్గురికి కుటుంబం పరిమితమైందన్నారు. పిల్లలు కూడా తల్లి తండ్రులు, గురువుల మాటలు వినే పరిస్థితి లేదకుండా పోయిందన్నారు. పిల్లలు కూడా మందలిస్తే ఆత్మహత్యలకు పాల్పడుతూ కుటుంబానికి శోకాన్ని మిగిలిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాదులో డ్రగ్స్ రాజ్యం ఉందన్నారు. ప్రస్తుతం డబ్బు ఉన్నప్పటికీ ప్రశాంత కరువైపోయిందని, సమాజం ఒత్తిళ్ల బారిన పడితే ప్రమాదకరంగా మారుతుందన్నారు. రామాయణం, భారతం మానవ సంబంధాలు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిందన్నారు. గతంలో మన దేశంపై దాడులు జరిగినప్పుడు సంస్కృతి సాంప్రదాయాలను కోల్పోయామని, వాటిని తిరిగి మోడీ హయాంలో సాధించామన్నారు. అందుకు నిదర్శనం అయోధ్య రామ మందిరం నిర్మాణమేనన్నారు. అమెరికా లాంటి దేశాలు మన ప్రధాని చిన్నచూపు చూసాయని, ప్రస్తుతం ఆదేశాలు రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నాయన్నారు. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందిన నరేంద్ర మోడీ మరో మారు ప్రధానమంత్రి కావాలంటే ప్రజలు బిజెపిని గెలిపించాలన్నారు. మల్కాజిగిరి ప్రాంతానికి సుపరిచితమైన నన్ను అభ్యర్థిగా ప్రకటించారని, ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ కళాకారులైన డివి మోహన్ కృష్ణ, వినోద్ బాబు తదితరులను ఆయన సన్మానించారు.

## కామారెడ్డిలో కెసిఆర్ ఓటమికి బంగారు తెలంగాణ టీం బాధ్యులు

**- ఉద్యమ తెలంగాణ కార్యకర్తలు చెప్పిన పట్టించుకోని కెసిఆర్, కేటీఆర్....**

**- తెలంగాణ ఆవిర్భావంలో ఉన్న నాయకులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు.**

**- తెలంగాణ రాష్ట్రంలో బలమైన పార్టీగా ఉన్న ఓటమికి కారణాలు ఏమిటి...?**

**- నైతిక బాధ్యత ఎవరు వహిస్తారు....**



కామారెడ్డి బ్యూరో మార్చ్ 12 వాయిస్ టుడే: తెలంగాణ అంటే టిఆర్ఎస్, టిఆర్ఎస్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే భారతదేశంలో టిఆర్ఎస్ పార్టీ అన్న పేరును మంట కలిపింది ఎవరు...? బంగారు తెలంగాణ టింతో పార్టీ ఓటమికి కారణమైంది. ఉద్యమ తెలంగాణ సభ్యులు అధిష్టానానికి సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంద అని టిఆర్ఎస్ ఉద్యమ నేత, సీనియర్ నేత అతిమాముల రమేష్ గుప్తా జిల్లా కేంద్రంలో విద్య నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ డిప్యూటీ స్పీకర్ గా ఉన్నపుడు పునాదులు పడ్డాయని, అప్పటినుండి ఇప్పటివరకు ఉద్యమ నేతగా ఉంటూ పలువురుతో, కలిసిపోయి తెలంగాణకు సాయి శక్తుల శక్తి కృషి చేశానని, 2001లో నక్సల్స్ మమ్మల్ని చుట్టుముట్టారన్నారు. కెసిఆర్ బావగారైన అడ్వకేట్ రామారావు సహకారంతో వదిలారని గద్గద స్వరంతో మాట్లాడారు. ఉద్యమ కాలంలో లేని నాయకులు వచ్చి ప్రస్తుతం పార్టీని ఓటమి కారాకులు అయ్యారని, వార్ రూమ్లో కో ర్ కమిటీ సభ్యులు ద్వారా సమాచారం ప్రతిపక్షాలకు వెళుతుందని చెప్పినప్పటికీ ఇన్చార్జిలు పట్టించుకోకపోవడం. పాత్రికేయుల పేరుమీద లక్షలు రాసి ఇవ్వకపోవడం, కెసిఆర్ ఓటమికి కారణమైందని అన్నారు. కెసిఆర్ టిడిపి పార్టీ నుంచి బయటికి వచ్చి తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పుడు కామారెడ్డి ప్రాంతం నుంచి నేనొక్కడినే సిద్దిపేటకు వెళ్లి వచ్చానని అక్కడ ఆయన లేకపోవడంతో సమాచారం తెలుసుకొని హైదరాబాద్ కు వెళ్లానని, ఆ సమయంలో నా వద్ద సెల్ ఫోన్ లేదని, పిపి నెంబర్ తో మాట్లాడే వాడనని, రోజుల్లో నన్ను రమేష్ గుప్తా గా కాకుండా గుప్తా గారు అని సంబోధించేవారు అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటివరకు నా రాజకీయ జీవితం తెరాసకే పరిమితం చేశానని అన్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు కనీసం కౌన్సిలర్ బీఫామ్ ఇవ్వలేని పరిస్థితిలో నన్ను ఇబ్బందులకు గురి చేశారని కన్నీటి పర్యంతమయ్యారు. బీటీ టీం తో కామారెడ్డి జిల్లాలో పార్టీకి బలంగా నష్టం జరిగిందని, ముందు ముందు కూడా జరుగుతుందని అన్నారు. వారు ఎవరని పాత్రికేయులు ప్రశ్నించగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చుట్టూ ఉన్న మనుషులని, ఆ విషయం కూడా అదిష్టనానికి సమాచారం ఇచ్చామని పట్టించుకోకపోవడంతోనే పార్టీకి, కామారెడ్డి లో పోటీ చేసిన కేసీఆర్ కి ఓటమి పాలయ్యారని చెప్పారు.2001లో సెల్ ఫోన్ లేని సమయంలో ఉదయం లేచి గ్రామాలకు వెళ్ళేటప్పుడు అటుకులు తీసుకువెళ్లి అన్నం గా భావించి సభ్యత్వం గ్రామాలలో సభ్యత్వం చేయించామని చెప్పారు. ఉద్యమ సమయంలో ఉన్న నాయకులు ఏ ఒక్కరు ప్రస్తుతం లేరని, ఉన్నావా వారిని రాజకీయంగా ఎదగనియ్యడం లేదన్నారు. పార్టీ మారుతున్నారా అని పాత్రికేయులు ప్రశ్నించగా నా శ్రేయోభిలాషులతో సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్ణయం మేరకు మార్పు ఉంటుందని చెబుతూనే మెడలో ఉన్న కండువాను తీస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.2001 నుండి తెలంగాణ వచ్చేవరకు ఆయన చేసిన ఉద్యమానికి సంబంధించిన ఫ్రంట్ మీడియా పాత్రికేయుల ముందు ఉంచారు.

## రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ల సంసిద్ధంగా ఉండాలి

**అన్ని జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



సిద్దిపేట, 12 మార్చి (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ ను ముందే గుర్తించాలని, పార్లమెంటు ఎన్నికల్లో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తప్పులు చేయవద్దన్నారు. పోలింగ్ రోజు రికార్డింగ్ కోసం సరైన వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతేకాక ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో బాగంగా అవసరమైన వీడియో సర్వేలెన్సు, వీడియో వీక్షణ తదితర పనుల కోసం అవసరమైన కెమెరాలను ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నికల సంఘానికి పంపించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను బాగా తీర్చిదిద్దారని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సైతం మంచి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్ ఓ కార్యాలయంతో పాటు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో కమ్యూనికేషన్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 13 లోగా పంపించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డేటా అప్డేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్, డిఆర్ఓ నాగరాజమ్మ ,ఆర్డీవోలు రమేష్ బాబు, బెన్ సాలెం, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న 4356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో అధ్యాపకుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, -రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సాహసపేతమైన నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అక్టోబర్ - 2021 నుండి ఖాళీగా ఉన్న 4356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకూలంగా వెంటనే స్పందించి పోస్టుల భక్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనిలో భాగంగా 4356 పోస్టుల భర్తీకి తెలంగాణ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 98. తేదీ 11/3/2024న జీవోను విడుదల చేయడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ ప్రెసిడెంట్ 1201 పోస్టులను భర్తీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పోస్టుల భర్తీకి ఆసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


రాష్ట్రంలో వైద్య కళాశాలల బలోపేతం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ప్రతి సంవత్సరం 634 కోట్ల 48 లక్షల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుందని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6958 స్టాఫ్ నర్సుల నియామకాల్లో భాగంగా మెడికల్ కాలేజీల్లో నియమకాలు చేపట్టామన్నారు. వైద్య కళాశాల లకు అనువైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన వైద్య విద్యను రాష్ట్రంలో అందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాహసపేతమైన నిర్ణయం వల్ల చేపట్టిన నియామకాల ద్వారా నేషనల్ మెడికల్ కమిషన్ తనిఖీల్లో ప్రధానంగా ఆధార్ బేస్డ్ అటెండెన్స్ మానిటరింగ్ సమస్యను అధిగమించబోతున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ నియామకాలు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ కమిటీ ద్వారా సత్వరమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ హెల్త్ సెక్రటరీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ నియమకాలు అన్ని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన జీవో ఎంఎస్ నెంబర్ 4271. తేదీ 01. 11. 2008లో ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఉంటాయని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

## అన్ని కుల సంఘాలకు సమన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పై హర్షం**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గుండా నిరంజన్**

**ఎన్నో ఏళ్ల కల నెరవేరడం పట్ల మున్నూరు కాపు సంఘం సంతోషం**



మల్కాజిగిరి : మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పట్ల మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడమని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ కల నెరవేర లేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేరుస్తున్నారని ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ ప్రజలకు ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు తప్పకుండా సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలిపారు. మున్నూరు కాపు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృద్ధికి కృషి చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.